క్లుప్తంగా

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని స్వప్న జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై నదని ప్రిన్సిపల్ సంగీత ఆదివారం తెలిపారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 1వరకు మహారాష్ట్ర ఔరంగాబాద్‌లో జరగబోయే జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్–19 సాఫ్ట్‌బాల్ పోటీలలో స్వప్న పాల్గొంటుందన్నారు. ఈసందర్భంగా స్వప్నను ప్రిన్సిపాల్ సంగీత, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిషన్, పీఈటీ జోత్స్న, హౌస్ టీచర్ చెన్నకేశ్వరి అభినందించారు.

డిచ్‌పల్లి సీఐగా మల్లేష్



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కే మల్లేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పని చేసిన కే కృష్ణ ఐజీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నిర్మల్ సీసీఎస్ సీఐగా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ డిచ్‌పల్లి సీఐగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మల్లేష్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే నేరుగా వచ్చి పోలీసులను సంప్రదించాలని సూచించారు.

నేడు కలిగోట్‌కు ఎమ్మెల్యే రాక

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామానికి సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలిగోట్‌లోని శ్రీ పుట్ట శివాలయాన్ని ఎమ్మెల్యే సందర్శిస్తారన్నారు. అనంతరం వివిధ కుల సంఘాలతో సమావేశమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు రావాలని ఆయన కోరారు.

రోటరీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఓ హోటల్లో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమాజానికి సేవ చేస్తున్న వారిని గుర్తించి ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌ను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో స్థానిక చిత్ర కళాకారుడు మహాదేవ్, ప్రకృతి వ్యవసాయదారుడు చిన్ని కృష్ణుడు, సంగీత దర్శకుడు, సింగర్ విజయ్ ఆయిల్నేనికు, మానసిక వైద్య నిపుణుడు, రోటేరియన్ డాక్టర్ విశాల్ ఆకుల, డిప్యూటీ తహసిల్దార్, సైక్లింగ్ అసోసియేషన్ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయకాంత్ ఉన్నారు. అంతకు ముందు గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో క్లబ్ 3150 గవర్నర్ శంకర్‌రెడ్డి బుసిరెడ్డి చల్లని నీటి ఫ్రీజ్(శీతల నీటి యంత్రం)ను అందజేశారు. కుమార్‌గల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గదులకు ఐరన్ కిటికీలను, తలుపులను ఫిట్టింగ్ చేసి, ఆవిష్కరించారు. మాధవ్ నగర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ రోడ్ బస్‌స్టాప్ షెల్టర్‌ను ఆవిష్కరించారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రసన్నకుమారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

31న క్రీడాపోటీలు



మోపాల్: మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఈనెల 31న పీవైఎల్ నాయకులు వేముల‌పల్లి కిరణ్ కుమార్ వర్ధంతి సందర్భంగా పీవైఎల్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా కోరారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 31న ఉదయం మోపాల్ హైస్కూల్‌లో కబడ్డీ, స్లో సైక్లింగ్, బీడీలు చుట్టడం, చిన్న పిల్లలకు కుర్చీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డివిజన్ కార్యదర్శి దండు మహేష్, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద యూత్, వీరయ్య సూపర్ మార్కెట్, చైతన్య చిల్డ్రన్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారులను పరీక్షించి మందులు అందజేశారు. చిల్డ్రన్ స్పెషలిస్ట్ చిదుర నవీన్ మాట్లాడుతూ.. ప్రతీ నెల రెండు, నాల్గవ గురువారం మధ్యాహ్నం నుంచి జిల్లా కేంద్రంలో చిన్నారులకు ఉచితంగా చికిత్స చేస్తామని, వినియోగించుకోవాలని కోరారు.

ముగిసిన ఖేలో ఇండియా పోటీలు

నిజామాబాద్ నాగారం: నగరంలోని ఉమెన్స్ కళాశాల మైదానంలో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న అండర్–13 (బాలికలు) ఫుట్‌బాల్ టోర్నీ ఆదివారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల హాజరై, ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ.. జిల్లా మహిళా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలని కోరారు. కేర్ ఫుట్‌బాల్ అకాడమీ చైర్మన్ నరాల సుధాకర్, కోచ్ గొట్టపాటి నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టోర్నీ విజేతగా నిలిచిన డెక్కన్ డైనమస్ జట్టు, రన్నరఫ్ జట్టుగా జిల్లా కేర్ ఫుట్‌బాల్ అకాడమీకి బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీ బెస్ట్ గోల్ కీపర్గా అక్షర, బెస్ట్ డిఫెండర్ ఇషిత, రోహితరెడ్డి బెస్ట్ మిడ్ ఫీల్డర్ డెక్కన్ డైనమస్, ఎమర్జింగ్ ప్లేయర్స్‌గా కీర్తన, ఫాతిమా ఎంపికయ్యారు. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఫాల్గుణ, రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు మంతెన రాజేందర్ రెడ్డి, డాక్టర్ కవితరెడ్డి, ఫరూఖ్, జావిద్, కేకే రెడ్డి, పద్మనాభ రెడ్డి, మహేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, భారతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న జడ్జి సునీత కుంచాల

పేరుకే సబ్ డివిజన్

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- అదనపు డ్యూటీలతో ఉన్నవారు సతమతం
- ఊసే లేని నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు

బోధన్‌టౌన్(బోధన్): మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బోధన్ ప్రాంతం పోలీస్ డివిజన్ కేంద్రంగా ఉన్నా అరకొర సిబ్బందే ఉన్నారు. ఈ డివిజన్ కేంద్రానికి రెండు సర్కిల్ కేంద్రాలు, 7 పోలీస్ స్టేషన్‌లు ఉన్నప్పటికి పూర్తి స్థాయిలో సిబ్బంది లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. బోధన్ డివిజన్‌లో 10 మండలాలు, 182 గ్రామాలు, ఒక పట్టణం ఉన్నాయి. 8 లక్షలకు పైగా జనాభా ఉంది. డివిజన్ కేంద్రం పరిధిలో ఒక పట్టణ పోలీస్ స్టేషన్‌తో పాటు 6 రూరల్ పోలీస్ స్టేషన్‌లు, రెండు సర్కిల్ కేంద్రాలు ఉన్నాయి. ఈ డివిజన్ కేంద్రానికి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు ఆనుకొని ఉండడంతో ఈ ప్రాంతంలో నేరాలు కూడా అధికంగా ఉన్నాయి.

మాట్కా, పేకాటతో పాటు దేశిదారు, గంజాయి తరహా కేసులు నమోదవుతున్నాయి. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలపై సాలూర, కందకుర్తి అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ అక్రమంగా దేశిదారు, గంజాయి రవాణా అవుతూనే ఉన్నాయి. రాష్ట్రాలను విభజిస్తూ మంజీరా, గోదావరి నది సరిహద్దులు ఉండడంతో ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. ఈ క్రమంలో శాంతి భద్రల పరిరక్షణ కోసం డివిజన్ కేంద్రానికి ఏసీపీ, పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోతో కలిపి ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్సైలు, 11 మంది ఏఎస్‌ఐలు, 14 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 126 మంది కానిస్టేబుల్స్ మొత్తం డివిజన్ పరిధిలో 164 మంది ఉన్నారు. డివిజన్ పరిధిలో 242 నుండి 300 మంది వరకు సిబ్బంది ఉండాల్సి ఉండగా 164 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పండుగలు, ఉత్సవాలు, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన సందర్భాలలో ఉన్న పోలీసులు సిబ్బంది రోజు వారీ విధులతో పాటు అదనపు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల బోధన్ పట్టణంలో గంజాయి కేసు నమోదు కాగా, గంజాయి కొనుగోలు చేసిన ప్రాంతం మహారాష్ట్రలోని కొండల్‌వాడిగా తేలింది. బోధన్ బస్టాండ్‌లో రూ.40 లక్షల విలువ చేసే బంగారంతో పాటు కిలో వెండి చోరీకి గురైంది. ఇదే కాకుండా డివిజన్ కేంద్రానికి అనుకొని ఉన్న నాగన్‌పల్లి సమీపంలోని పెట్రోల్ బంక్‌లో చెడ్డీ గ్యాంగ్ తరహాలో పెట్రోల్ బంక్ సిబ్బందిపైకి దాడికి యత్నిస్తూ చోరీకి యత్నించారు. ఈ రెండు కేసులు దర్యాప్తు చేసిన పోలీసులకు ఈ చోరీ మహారాష్ట్రకు చెందిన ముఠా పనే అని నిర్ధారణ అయ్యింది. వీటితో పాటు పలు చిన్నా, చితకా కేసులు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్నాయి. డివిజన్ కేంద్రంలో గతంలో 8 మండలాలు ఉండగా ప్రభుత్వం సాలూర, పొతంగల్, చందూర్, మోస్రా మండలాలను అదనంగా ఏర్పాటు చేసింది. మండలాలు ఏర్పాటు చేసినా అక్కడ పోలీస్‌స్టేషన్‌లు మాత్రం ఏర్పాటు చేయలేదు.



బోధన్ పట్టణంలోని రూరల్ సీఐ కార్యాలయం

మహిళా పోలీస్ స్టేషన్ కరువు

బోధన్ డివిజన్ కేంద్రంలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఉండాల్సి ఉండగా ఇప్పటికీ కాగితాలకే పరిమితమైంది. మహిళా హెడ్ కానిస్టేబుల్స్ ఉన్నప్పటికి వారు మామూలు విధులకే పరిమితమవుతున్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌లో కుటుంబ తగాదాలకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నప్పటికి పరిష్కారంలో తీవ్ర జాప్యం నెలకొంటుంది.

డివిజన్ కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూడా లేదు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు డివిజన్ కేంద్రానికి పూర్తి స్థాయిలో పోలీసు సిబ్బందిని నియమించి శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ప్రతిపాదనలు పంపాం



బోధన్ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించేందుకు ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపాం. మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అలాగే నూతనంగా ఏర్పాటైన మండలాల్లో పోలీస్ స్టేషన్‌ల ఏర్పాటు అంశం ఉన్నత అధికారుల దృష్టిలో ఉంది. – కిరణ్ కుమార్, ఏసీపీ

నూతన నర్సింగ్ ఆఫీసర్స్‌కు గుర్తింపుకార్డులు

నిజామాబాద్ నాగారం: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా స్టాఫ్ నర్స్ /నర్సింగ్ ఆఫీసర్స్‌గా ఎంపికైనవారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఐడీ కార్డు కోసం రావాలని డీఎంహెచ్‌వో సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం, ఉదయం 9 గంటలకు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయము, ఐడీవోసీలో హాజరుకావాలన్నారు. సెలెక్ట్ అయిన వారికి గుర్తింపు కార్డు జారీ చేస్తామన్నారు. అలాగే ఈనెల 31న హైదరాబాదులో నిర్వహించే నియామక పత్రం స్వీకరణ కార్యక్రమానికి వెళ్లడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కలెక్టర్, ఆర్డీవోలను సస్పెండ్ చేయాలి



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల విషయంలో తప్పుడు నివేదికలు సృష్టిస్తున్న జిల్లా కలెక్టర్, ఆర్మూర్ ఆర్డీవోను సస్పెండ్ చేయాలని మైనార్టీ కౌన్సిలర్లు, నాయకులు డిమాండ్ చేశారు. అవిశ్వాస తీర్మానం నెగ్గిన చైర్ పర్సన్ ఎన్నికకు అడ్డు పడుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని నిరసిస్తూ ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మైనార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్ నాయకులు నివేదికలు తారుమారు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వైస్ చైర్మన్‌ను ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమించి నూతన చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించకుంటే కలెక్టరేట్ ముట్టడి చేపడుతామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, మైనార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి



బాగేపల్లి జీపీ పాలకవర్గం సభ్యులను సన్మానిస్తున్న కార్యదర్శి, గ్రామస్తులు



అక్బర్‌నగర్ జీపీ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తూ..

రెంజల్(బోధన్): గ్రామస్తులు అందించిన సహాయ సహకారాలతోనే గ్రామంలో అభివృద్ధి జరిగిందని బాగేపల్లి సర్పంచ్ పాముల సాయిలు తెలిపారు. ఆదివారం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీకాంత్, పాలకవర్గం సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జీపీ పాలకవర్గం సభ్యుల పదవీకాలం పూర్తవడంతో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు సత్కారం చేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్‌ను గ్రామస్తులు సన్మానించారు.

అక్బర్‌నగర్‌లో..

రుద్రూర్: అక్బర్‌నగర్ గ్రామంలో జీపీ పాలకవర్గ సభ్యులను ఆదివారం స్థానిక నాయకులు సన్మానించారు. గ్రామ పంచాయతీ పదవీ కాలం ముగియనుండడంతో సర్పంచ్ గంగామణి ప్రసాద్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి వారు ఎంతో కృషి చేశారని కొనియాడారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నగేష్, మాజీ సర్పంచ్ డి.భీమప్ప, నాయకులు రాంబాబు తదితరులు ఉన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో..

మాక్లూర్: పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం అడవి మామిడిపల్లి మాల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ చింత మల్లారెడ్డి, ఎంపీపీ మాస్త ప్రభాకర్‌లను ఘనంగా సన్మానించారు. గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ్యులు చింత పురుషోత్తం, భూపతి చిన్నమ్మ, తలారి పుణ్యారాజ్‌లను కూడ సన్మానించారు. మాల సంఘం అధ్యక్షుడు భూపతి రవి, కార్యదర్శి దేవతి లింగన్న, కోశాధికారి కూనసాగర్, ఉపాధ్యక్షులు భూపతి, రాజేశ్వర్, సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఎడపల్లి(బోధన్): ఠాణాకలాన్ గ్రామంలో ఆదివారం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై ఇలియాస్ మాట్లాడుతూ.. స్మార్ట్‌ఫోన్‌కు వచ్చిన ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. రైతులు, మహిళలను ఆధార్, కేవైసీ వంటి వాటి కోసం అపరిచితులు ఫోన్ చేసినా ఓటీపీలు చెప్పవద్దని తెలిపారు. ఎలాంటి అవసరాలు ఉన్నా సంబంధిత అధికారులు, బ్యాంక్ అధికారుల దగ్గరకు వెళ్లి వివరాలు తెలుసుకోవాలని చెప్పారు. సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు తీసుకుంటే 1930కు డయల్ చేస్తే వెంటనే సైబర్ పోలీసులు స్పందించి 24 గంటలలో ఖాతాను లాక్ చేస్తారని చెప్పారు. కానిస్టేబుళ్లు లాలాజీ, భాస్కర్, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంటకు రక్షగా చీరలు



మనోహరాబాద్‌లో మొక్కజొన్న పంటకు కట్టిన చీరలు

మండలంలోని మనోహరాబాద్‌లో వివిధ పంటలకు చీరలు రక్షణగా నిలుస్తున్నాయి. రైతులు తమ పంటలను అడవి పందుల నుంచి రక్షించుకోవడానికి చుట్టూ చీరలను కట్టారు. పంటల చుట్టూ రంగు రంగుల చీరలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. అంతేకాక అడవి పందుల బారి నుంచి పంటలను కాపాడుతున్నాయి.

– జక్రాన్‌పల్లి

ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

సిరికొండ : మండలంలోని దుప్యాతండా జీపీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులను సర్పంచ్ పద్మమదన్ ఆదివారం సన్మానించారు. గ్రామానికి చెందిన 31 మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం చేస్తున్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. చిన్న తండా నుంచి 31 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మహేందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం మోటాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డప్పువాయిద్యాలతో భక్తులు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఓడిబియ్యం పోసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు సంఘ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు గుడి ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అర్కల నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగత్‌రెడ్డి, కేశ్‌పల్లి గంగారెడ్డి, అంగల్ ఉదయ్‌రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.



రామాయణ పఠనం పూర్తి

నిజామాబాద్ సిటీ: నగరంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వారంరోజులుగా జరుగుతున్న రామాయణ పఠనం ఆదివారంతో పూర్తయినట్లు సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ తెలిపారు. ఈ పవిత్ర కార్యంలో భక్తులు, సమితి సభ్యులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో రామాయణ పారాయణం నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షుడు యోగా రాంచందర్, కోశాధికారి బచ్చుగోపాల్, సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సాగర్ కాలువ పరిశీలన



రుద్రూర్ : పోతంగల్ మండలంలోని నిజాంసాగర్ కాలువను ఆదివారం మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి పరిశీలించారు. కాలువ శిథిలావస్థకు చేరి ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగు నీరందడం లేదని రైతుల విన్నపం మేరకు మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కాలువలో పూడిక పేరుకుపోయి సాగు నీరందడం లేదని, సుంకిని నుంచి కొల్లూర్, రాంగంగా నగర్, సోంపూర్ శివారుకు సాగు రావడం లేదని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. సంబంధిత మంత్రి, అధికారులు దృష్టికి సమస్య తీసుకెళ్తామని ఆయన హామీనిచ్చారు. నాయకులు శంకర్, హన్మంత్ తదితరులున్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
జీర్నుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,300	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	59,290		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కెప్టెన్ మిల్లర్(తెలుగు)-10.30 హనుమాన్(తెలుగు)- 1.20, 4.25,7.30, 10.30
స్క్రీన్-2	అయలాన్ -10.30,4.30,10.30 గుంటూరుకారం -1.30,7.30
స్క్రీన్-3	ఫైటర్(హిందీ)3డీ-10.20, 4.25,7.20,10.35 కెప్టెన్ మిల్లర్(తెలుగు)- 1.30,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైటర్(హిందీ)-3డీ-8.40,12.15, 3.50, 7.25,11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00,3.20, 6.40,10.00
స్క్రీన్-3	గుంటూరుకారం-3.40, 10.10 నా సామిరంగ(తెలుగు)-7.00
స్క్రీన్-4	అయలాన్(తెలుగు)-12.50,7.20 కెప్టెన్ మిల్లర్(తెలుగు)-4.10,10.40
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	ఫైటర్(హిందీ)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	కెప్టెన్ మిల్లర్ (తెలుగు)